

8లో..

## మానసిక అనారోగ్యంతోనే సమస్యలు

- 23, 24, 25 తేదీల్లో ఉచిత కన్సల్టెన్సీ
- దక్ష చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వాహకురాలు పూర్ణిమ
- సద్వినియోగం చేసుకోవాలంటూ పిలుపు


# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 238
పేజీలు : 08 | వెల: రూ.5/-

శనివారం
జూన్ 21, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# ఆరోగ్య యోగం

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కలెక్టర్లు
- ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం అంటూ కితాబు
- పురావస్తు, ఆయుష్ సంయుక్త ఆధ్వర్యంలో ఖిలావరంగల్ లో నిర్వహణ

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు జిల్లా పాలనాధికారులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాజకీయాలకు అతీతంగా పలువురు నేతలు, ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేశారు. యోగా మన భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, ఇది శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తుందంటూ పలువురు వక్తలు ప్రశంసించారు. ఔషధాలతో అవసరం లేకుండా ఆరోగ్యంగా జీవించడానికి యోగా ఒక అద్భుతమైన మార్గమని కొనియాడారు. ఆయుష్, పురావస్తు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ కోటలోని కీర్తి తోరణాల మధ్య సుమారు వెయ్యి మందితో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ తో కలసి పాల్గొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీపీ సన్ ప్రీత్ సింగ్ సిబ్బందితో కలిసి యోగాలో పాల్గొన్నారు. వందలాదిగా తరలి వచ్చిన వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు భద్రకాళి ట్యాంక్ బండ్ పై యోగా చేశారు.

**- వరంగల్ వాయిస్ నెట్ వర్క్**



వివరాలు 2లో..

## ఘనంగా ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

- హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ప్రమాణస్వీకారం చేయించిన ఈఓ శేషు భారతి

8లో..






8లో..

## ప్రభుత్వ పథకాలు పటిష్ఠంగా అమలు కావాలి

- నిబంధనకు పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి
- నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి
- గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి
- దిశ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య



# ఆరోగ్య యోగం

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కలెక్టర్లు
- ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం అంటూ కితాబు
- పురావస్తు, ఆయుష్ సంయుక్త ఆధ్వర్యంలో ఖిలావరంగల్ లో నిర్వహణ

**వరంగల్ వాయిస్ నెట్ వర్క్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్, పురావస్తు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఖిలావరంగల్ కోటలోని కీర్తి తోరణాల మధ్య సుమారు వెయ్యి మందితో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఈ సంవత్సరం 11 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగ ఫర్ వన్ ఎర్త్ – వన్ హెల్త్ అనే విధంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. యోగ విశిష్టత దాని ప్రాముఖ్యం, దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి కలెక్టర్ వివరించారు. ఆధ్యాత్మిక అనుభూతికి ప్రతి ఒక్కరు యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి యోగ నిదర్శనమని, ఆరోగ్యానికి జీవ ఔషధమని కలెక్టర్ తెలిపారు. తనువు మనస్సు ఆత్మను ఏకం చేసే సాధనమే యోగా అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో కలిసి యోగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, పోశాల పద్మ స్వామి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ అనసూయ, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, ఆయుష్ జిల్లా ఇంచార్జి మైదం రాజు, డీపీఆర్ఓ అయూబ్ అలీ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, సీపీఓ గోవిందరాజన్, డీబీసీడీవో పుష్పలత, తహసీల్దార్ లు నాగేశ్వరరావు, ఫణి కుమార్, యోగా గురువు అమృతవల్లి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, పురావస్తు శాఖ అధికారి కృష్ణారెడ్డి, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## యోగాతో ఒత్తిడిని అధిగమించవచ్చు : సీపీ సన్ ప్రీత్ సింగ్

నిత్యం యోగా సాధన చేస్తే విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిళ్లను అధిగమించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువతీ యువకులు, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ సీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మన పూర్వీకులు అందించిన యోగాకు ప్రపంచ గుర్తింపు రావడంతో పాటు ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం భారతీయులుగా మనమందరం గర్వపడాలన్నారు. యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామన్నారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా శిక్షకులతో కలిసి సీపీతో సహా పోలీస్ అధికారులు, సిబ్బంది, విధ్యార్థులు ఉత్సహంగా యోగాసనాలు సాధన చేసారు. ఈ కార్యక్రమములో డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్, బోనాల కిషన్, ప్రభాకర్ రావుతో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంకు వచ్చిన యువతతో పాటు, విధ్యార్థులకు వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ సైదులు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలపై వివరించారు. అనంతరం మత్తు పదార్థాల వ్యతిరేకంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు.





## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం..

### కడియం కావ్య, నాయిని

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయంలో ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా డేలో స్థానిక శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగా అభ్యాసన కార్యక్రమంలో భాగంగా వీరు యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. శరీరంలోని ప్రతి అవయవానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఐక్యరాజ్యసమితిలో 177 దేశాల్లో నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. మారుతున్న జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆయుష్ డిపార్ట్మెంట్ వారు పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం మరియు ఆరోగ్యం కోసం యోగాను ప్రోత్సహించాలన్నారు. అనంతరం రుద్రేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, మహదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా వైద్యశాల అధికారి అప్పయ్య, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, సుగుణాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, మాడిశెట్టి సతీష్, యోగ నిపుణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం శుభాకాంక్షలు : గంట రవికుమార్



యోగా అంటే.. వ్యాయామం మాత్రమే కాదు, ఇది ఐక్యత, సామరస్యాన్ని చాటి చెప్పే నిత్యసాధన అని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా శనివారం హసన్ పర్తి మండలంలోని సుజాత విద్యానికేతన్ పాఠశాలలో మండల అధ్యక్షుడు మారం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి గంట రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న వారందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మండల నాయకులు కొయ్యడ రాజు, హరిశంకర్, చంద్రన్న, సురేష్, మండలం మహిళా మోర్చా నాయకురాలు ఉమాదేవి, మమత, మధు, రాణి, మహేందర్ రెడ్డి, సాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాణి విద్యానికేతన్ లో..

శిరంగి రాజా రాం తోటలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సామల స్వరూప, కరస్పాండెంట్ సామల సుధాకర్ మోగాసనాలతో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఒక్కను నిత్యం యోగా చేయడం ద్వారా ఎలాంటి రుగ్మతలు మన దరిచేరవన్నారు. విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి పెరిగి చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చుతారన్నారు.



## మెరేణా గ్లోబల్ స్కూల్ లో..

కరీమాబాద్ రోడ్ లోని మెరేణా గ్లోబల్ స్కూల్ లో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు యోగాసనాలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. యోగాసనాలు మన జీవన శైలిలో భాగం కావాలని పాఠశాల కరస్పాండెంట్ సామల మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ సామల లావణ్య సూచించారు. ప్రతి ఒక్కరు క్రమం తప్పకుడా యోగాసనాలు వేయాలన్నారు.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, జూన్ 21, 2025

# ప్రపంచ శాంతి, ఆరోగ్య జీవనశైలి యోగాతోనే సాధ్యం

- ఉజ్వల భారతి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రపంచ శాంతి, సామరస్యాలకు, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగాసనాలు ప్రతిబింబమని ఉజ్వల భారతి స్వచ్ఛంద సంస్థ సీఈవో ఆచార్య గడ్డం భాస్కర్ తెలిపారు. పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బాస్కెట్‌బాల్ మైదానంలో ఉజ్వల భారతి ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి 7:30 గంటల వరకు యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం భాస్కర్ మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. యోగాసనాలు మన జీవితంలో భాగమైతే నిశ్చలమైన మనస్తత్వం కలిగి, శరీరానికి, మనస్సుకు మధ్య సమతుల్యత ఏర్పడి పటిష్టమైన జీవనయానం కొనసాగుతుందని వివరించారు. పురాతన కాలం నుంచే యోగాసనాల గొప్పతనం తెలుసు కాబట్టి మన దేశంలోనే కాకుండా విదేశీయులు సైతం వీటిని ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. మహర్షి పతంజలి తన యోగ సూత్రాల ద్వారా ఈ రంగానికి విశేష కృషి చేశారని తెలిపారు. నియమం తప్పకుండా యోగాసనాలు చేయడం వల్ల అనేక సమస్యలు పరిష్కరించబడతాయని, దేహం చురుకుగా ఉంటుందని, ఆందోళనలు తగ్గి ప్రశాంతత ఏర్పడుతుందని భాస్కర్ వెల్లడించారు. ఆరోగ్య సమస్యలకు యోగా ద్వారా పరిష్కార మార్గాలు లభిస్తాయని ఆయన అన్నారు. యోగాసనాలు కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా మానవతా విలువలతో కూడిన సమాజ శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ శాంతి సామరస్యాలకు



కేంద్ర బిందువుగా మారుతుందని చెప్పారు. సూర్య నమస్కారాలు యోగాలో ముఖ్యమైన ఆసనమని, ప్రస్తుత ప్రపంచ పోటీ మార్కెట్‌లో డిజిటల్ టెక్నాలజీ, ఏఐ ప్రాచుర్యం పొందుతున్న పరిస్థితులలో ఎదురయ్యే ఒత్తిడిలు, ఆందోళనల నుండి విముక్తి పొంది ప్రశాంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి యోగ విద్య తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉన్నతమైన జీవనశైలిని, సంతృప్తికరమైన జీవితాన్ని ప్రసాదించే యోగాసనాలను ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలు ఆచరించాలని ఉజ్వల భారతి స్వచ్ఛంద సంస్థ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో యోగా గురువు అయిన ఆవుల శ్రీనివాస్ యోగాలో ముఖ్యమైన ఆసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రధానమైన సూర్య నమస్కారాల్లో భాగంగా 12 ఆసనాలను, ఇతర ఆసనాలను స్వయంగా పర్యవేక్షించి యోగా కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ సులభమైన రీతిలో నేర్పించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురయ్య, డాక్టర్ అరవింద స్వామి, ఎం.ఎం. మూర్తి, డాక్టర్ దివాకర్, రామస్వామి గౌడ్, బండా వివేకానందం, సమ్మయ్య, రిటైర్డ్ హెడ్మాస్టర్ విజయ ప్రకాష్ రెడ్డి, మనోహర్, అశోక్ రావు, గాజుల సంపత్, రామస్వామి గౌడ్ పాల్గొన్నారు.

## యోగా గురువు శ్రీనివాస్‌కు సత్కారం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం కాకతీయ మెడికల్ కాలేజీ ఆవరణలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా యోగా వేడుకలు జరిగాయని ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 4,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారికి యోగాలోని ప్రాణాయామం, ధ్యానం, ఆసనాలు, సూర్య నమస్కారాలను శ్రీనివాస్ చేయించారు. గత 25 సంవత్సరాలుగా ప్రజలందరికీ యోగాను ఉచితంగా అందిస్తున్నందుకు గాను ఈ కార్యక్రమంలో పోశాల శ్రీనివాస్‌ను సత్కరించారు. కాళోజీ నారాయణరావు వైద్య, ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ పి.వి. నందకుమార్ రెడ్డి, కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్ కుమార్ రెడ్డి, ఎస్సార్ విద్యాసంస్థల అధినేత ఎ. వరదా రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాగార్జున రెడ్డి, వికాస తరంగిణి అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ చేతుల మీదుగా ఆయన సన్మానం అందుకున్నారు. ఈ సందర్భంగా పోశాల శ్రీనివాస్ మాట్లాడుతూ, 25 ఏళ్లుగా ప్రజలకు ఆరోగ్యం, ఆనందం అందిస్తున్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో..



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అద్భుతంగా ధ్యానం, యోగాసనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ యోగాతో మనసు ప్రశాంతంగా ఉంటుందని, ఆసనాల వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రతిరోజూ తప్పకుండా యోగా చేయాలని, తద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని కోరారు. యోగా మన పూర్వీకులు అందించిన వరం, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు దీనిని ఆచరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ఆరోగ్యం కోసం యోగా ఆచరిద్దాం



**వరంగల్ వాయిస్, వరంగల్:** తనువులోని అణువణువులను కదిలించేది యోగా అని యోగా మాస్టర్ పనికర సత్యనారాయణ తెలిపారు. వరంగల్‌లోని గోపాలస్వామి గుడి తోట మైదానంలో శనివారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్‌ను సన్మానించారు. పనికర సత్యనారాయణ మాట్లాడుతూ, యోగా ఆచరించడం వల్ల ఆరోగ్యం, ఆనందం, సంపూర్ణ మానసిక వికాసం కలుగుతాయని అన్నారు. ఒక్కొక్క ఆసనం ఒక్కొక్క అవయవం పనితీరును మెరుగుపరుస్తుందని ఆయన వివరించారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్‌క్రాస్ సహకారంతో రక్తదాన కార్యక్రమం చేపట్టారు. తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం 46 మంది రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా టీం సభ్యులు వసునూటి రాధాకృష్ణ, నూనె రాజేశం, ఎం. కోటి, సోమరాతి కిరణ్, బాబన్న, కిషోర్, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయప్రకాష్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి పి.సాంబయ్య పాల్గొన్నారు.7702676584 నంబర్లను సంప్రదించవచ్చని ఆమె సూచించారు.

## ఏనుగల్లు ఉన్నత పాఠశాలలో..




**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని ఏనుగల్లు ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి అధ్యక్షతన యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, యోగా మనిషి జీవితంలో ఒక ముఖ్యమైన భాగమని, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

మహేశ్వరం జడ్పీ పాఠశాలలో యోగా దినోత్సవం




**వరంగల్ వాయిస్, నర్సంపేట :** యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మహేశ్వరంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లను అధిగమించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని స్వరూప తెలిపారు. మనసు ప్రశాంతంగా ఉంటే ఎన్నో రకాల సమస్యలు దూరం అవుతాయని ఆమె పేర్కొన్నారు. యోగా కేవలం వ్యాయామం కాదని, అది ఒక జీవన విధానం అని, మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ యోగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాగ్దేవి పాఠశాలలో..




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక శ్రీనగర్ కాలనీలో ఉన్న వాగ్దేవి గ్లోబల్ స్మార్ట్ పబ్లిక్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వాగ్దేవి విద్యాపీఠం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ నల్ల వాసుదేవరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ వీసం స్వప్న ఈ వేడుకలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా సాధనతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం లభిస్తాయని, నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. యోగా టీచర్ రాజేందర్, ప్రిన్సిపాల్ సమత, అడ్మిన్ శోభారాణి, ఉపాధ్యాయులు పూజిత, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నక్కలగుట్ట వైబ్రెంట్ అకాడమీలో..




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నక్కలగుట్టలోని వైబ్రెంట్ అకాడమీలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయని ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ప్రాణాయామం, ధ్యానం, వివిధ రకాల ఆసనాలు, మరియు పిరమిడ్స్ ప్రదర్శించారు

## ఎంజీఎం ఆసుపత్రిలో..




**వరంగల్ వాయిస్, వరంగల్:** ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడానికి యోగా ఒక అమూల్యమైన సాధనం అని డా. కీర్తి సతీష్ కుమార్ పేర్కొన్నారు. యోగా అనేది శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయ విధానమని ఆమె అన్నారు. "ప్రపంచ యోగా దినోత్సవం" సందర్భంగా ఎంజీఎం ఆసుపత్రిలో నిర్వహించిన యోగా డే కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, జూన్ 21, 2025


# పరకాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

## ● ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరు




**వరంగల్ వాయిస్, పరకాల :** శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో యోగా గురువు కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవడానికి యోగా ఒక అమూల్యమైన సాధనం అని అన్నారు. మన దైనందిన జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందని, మానసిక ప్రశాంతతకు, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. యోగా శరీరం, మనస్సు, ఆత్మకు మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయ విధానమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని తాను బలంగా నమ్ముతున్నానని అన్నారు. ఈ సందర్భంగా యోగా నిర్వాహకులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.

# శాయంపేటలో యోగా వేడుకలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర పాఠశాల, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, పెద్దకోడెపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆసనాలపై అవగాహన కల్పించారు. యోగా టీచర్ చంద్రయ్య విద్యార్థులకు ఆసనాలతో పాటు చక్కటి ఆహార నియమాలు, తగిన నిద్ర ఆవశ్యకతను సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారయ్య నాయక్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని, ప్రతిరోజూ యోగాలో భాగంగా ధ్యానం, ఆసనాలు చేయాలని సూచించారు. యోగాసనాల ద్వారా చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని, జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుకోవాలంటే యోగాసనాలు తప్పనిసరి అని హెడ్ మాస్టర్ వక్కాణించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయ బృందం, సీఆర్‌పీ వంశీ పాల్గొన్నారు.

# కరీమాబాద్ గురుకుల డిగ్రీ కళాశాలలో..



**వరంగల్ వాయిస్, కరీమాబాద్:** కరీమాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని వివిధ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే, వరంగల్ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఖిలా వరంగల్‌లో కలెక్టర్ సత్యశారద సమక్షంలో యోగా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా యోగాలో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థులకు యోగా గురువు ప్రేమలత ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రాధిక తెలియజేశారు. డిగ్రీ ప్రవేశాలకు తప్పనిసరి అయిన ఆన్‌లైన్ 'దోస్త్' రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈ నెల 25 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రాధిక తెలిపారు. ప్రిన్సిపాల్స్ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్లకు 7995010683 నెంబర్ లో సంప్రందించాలని కోరారు.

# వెల్ది మోడల్ స్కూల్లో..



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** వెల్ది మోడల్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మారపాక రాజయ్య, వాసుదేవ్ పర్యవేక్షణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ గడ్డం జయశ్రీ మాట్లాడుతూ యోగా కేవలం శరీరానికే కాకుండా మానసికంగా కూడా ఉపయోగపడుతుందని, తద్వారా మనిషి సంపూర్ణ ఎదుగుదలకు యోగా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, మల్లం శ్రీధర్, తుమ్మ రవి, రామకృష్ణస్వామి, రుద్రమదేవి, పార్వతి, సౌజన్య ప్రియ, షహనా సుల్తానా, శశి కుమారి, సురేఖ, మాలతి, లలిత, వసంత మాధురి, బాలరాజు పాల్గొన్నారు.

# కామారం అమృత్ సరోవర్ వద్ద యోగా ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఆత్మకూరు మండలం కామారం గ్రామంలోని అమృత్ సరోవర్ వద్ద యోగా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, యోగా అంటే ఐక్యం అని అర్థం అని, యోగా ఒక సమకాలీన విజ్ఞాన శాస్త్రమని, మన కాలానికి ఇది ఎంతో ముఖ్యమైనదని అన్నారు. అన్నింటితో ఐక్యమైతే అదే యోగా అని ఆయన పేర్కొన్నారు. యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే ఒక ప్రాచీన అభ్యాసమని, ఇది శ్వాస నియంత్రణ, ధ్యానం, భంగిమలతో కూడి ఉంటుందని తెలిపారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడంలో యోగా సహాయపడుతుందని, ప్రతి ఒక్కరూ ఉదయం తప్పకుండా యోగా చేసేలా అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఉపాధి హామీ ద్వారా చేపట్టిన మునగ, మామిడి ప్లాంటేషన్స్‌ను శ్రీనివాసరావు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు సుధాకర్, సురేందర్, జిపి సిబ్బంది రాంబాబు, రాంచందర్, గ్రామస్తులు, ఉపాధి హామీ వేతనదారులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో యోగాభ్యాసం

**వరంగల్ వాయిస్, దామెర :** దామెర మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో యోగాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు వేల్పుల రాజ్‌కుమార్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు ఎక్కలదేవి శ్రవణ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్, జిల్లా దళిత మోర్చ ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, మండల నాయకులు బిల్లా రమణ రెడ్డి, సందేసారి సంతోష్ బాబు, మాడబోయిన సాంబారాజు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ పెరుక శ్రీనివాస్, కనుకుంట్ల రాము, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## డాక్టర్ లలితా దేవి



**వరంగల్ వాయిస్, నడికూడ :** యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని, ఒత్తిడిని జయించాలంటే యోగా ఒక్కటే మార్గమని జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలితాదేవి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండలంలోని రాయపర్తి పీహెచ్‌సీలో వైద్య సిబ్బందికి యోగా ప్రాముఖ్యతను ఆమె వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ లలితాదేవి మాట్లాడుతూ, యోగా ప్రాచీన భారతీయ కళ అని, భారతీయులకు ఎంతో గర్వకారణమని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం అరగంట యోగా చేయాలని, యోగా చేసే వారి ఆలోచన, నిర్ణయ శక్తి మెరుగుపడతాయని, తద్వారా మంచి ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఆమె సిబ్బందికి ప్రాణాయామం, యోగా విద్యను నేర్పించారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ కొక్కొండ దివ్య, ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్. రాజ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ నర్స్ ఎలిజబెత్, సూపర్వైజర్లు సాంబయ్య, ప్రశాంతి, అరుణకుమారి, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని వరంగల్‌లోని పాలిటెక్నిక్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ అన్నారు. అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ ఎం. యశస్విని ఆధ్వర్యంలో శనివారం బాలికల పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్‌లో విద్యార్థులకు యోగాసనాలను చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. రాంప్రసాద్ మాట్లాడుతూ, జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వివిధ యోగాసనాలతో కలిగే ఉపయోగాలను యోగా సాధకులకు వైద్యాధికారి డాక్టర్ ఎం. యశస్విని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల దశరథం విద్యార్థులకు పెన్నులు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ లెక్చరర్ సరళ కుమారి, ఫార్మసీ లెక్చరర్ శోభారాణి, స్టూడెంట్ అడ్వైజర్ వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ డి. సురేందర్, యూ.ఎఫ్.డబ్ల్యూ.సి. ఎం.జి.ఎం. హాస్పిటల్ సూపర్‌వైజర్ నర్మద, ఏ.ఎన్.ఎం. లక్ష్మీ భాయ్, ఆశ కార్యకర్తలు రాణి, కవిత, మరియా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధనోద్యమానికి దిక్సూచి జయశంకర్

● దాస్యం వినయ్ భాస్కర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్వరాష్ట్ర సాధనోద్యమానికి దిక్సూచి ఆచార్య జయశంకర్ అని, తెలంగాణ జాతిని జాగృతం చేసిన మహనీయుడని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన బాటలో తాము పయనిస్తామని దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. తెలంగాణే శ్వాసధ్యాసగా జీవించిన మహనీయుడు ఆయన అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కేసీఆర్ గారికి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అండగా, దిక్సూచిగా నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏకశిలా పార్కును ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతి వనంగా మార్చడం జరిగిందని తెలిపారు. ఆ మహనీయుని ఆశయాల సాధనలో కొనసాగుతామని ఆయన ప్రతినబూనారు.



"నీళ్లు, నిధులు, నియామకాలు" నినాదంతో తెలంగాణ సమాజానికి జరిగిన అన్యాయాన్ని వివరించిన ఉద్యమ రథసారధి జయశంకర్ అని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ తర్వాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతి వనం (ఏకశిలా పార్కు)లోని జయశంకర్ సార్ విగ్రహానికి కూడా పూలమాల వేసి నివాళులర్పించారు.

# రాజకీయాలకు అతీతంగా పోరాడిన మహనీయుడు ఆచార్య జయశంకర్

మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాజకీయ పార్టీలకు అతీతంగా జీవితాంతం ఒకే అంశంపై పోరాటం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఏకశిలా పార్కులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వన్నాల మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగిన కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ వాదాన్ని పుణికి పుచ్చుకున్నారని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఆంధ్ర, సమైక్య వలసవాదుల దోపిడీపై గళం విప్పిన ఏకైక విద్యావేత్త కొత్తపల్లి జయశంకర్ అని వన్నాల కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఎన్నాళ్లు యాచించాలనే కసి, పట్టుదలతో 1952లో నాన్-ముల్కీ, "ఇడ్లీ సాంబార్ గో బ్యాక్" ఉద్యమంలో, 1969లో తొలి దశ తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారని వన్నాల తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాటం చేసిన మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కళ్లారా చూడకుండానే దివంగతులు కావడం విచారకరమని వన్నాల ఆవేదన వ్యక్తం చేశారు.



# ప్రజల ప్రాణ నేస్తం ప్రొఫెసర్ జయశంకర్

జయశంకర్ విగ్రహానికి ఎమ్మెల్యే నాయిని నివాళి

**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** తెలంగాణ ఉద్యమ మహానాయకుడు, ప్రజల ప్రాణ నేస్తం, ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం ఉదయం బాలసముద్రంలోని ఏకశిల పార్క్ వద్ద ఉన్న జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జయశంకర్ ఏకైక ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రం కోసం శ్రమించారని, ఆయన ఊహించిన తెలంగాణను ఆచరణలో నెరవేర్చే బాధ్యత మనపై ఉందని అన్నారు. తెలంగాణ ఆత్మకు, విద్యార్థి ఉద్యమాలకు ఆయనే స్ఫూర్తి అని, నేడు ప్రజా ప్రభుత్వం వారి ఆశయాల బాటలో నడుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.



# కాశిబుగ్గలో యోగా డే



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రపంచ యోగ డే సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలోని 19వ డివిజన్ ఓ సిటీ లోని ఇండోర్ స్టేడియం వద్ద శనివారం యోగ డే సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో ఓ సిటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సొల్లేటి శ్రీధర్ రెడ్డి, రిషి, రవికుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఒక చారిత్రక పురుషుడు

■ డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఘన నివాళి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ముల్కి, జై తెలంగాణ, మలిదశ ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చూడకుండానే కన్నుమూసిన ఆచార్య జయశంకర్ ఒక చారిత్రక పురుషుడు అని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. శనివారం కేయూ జంక్షన్‌లోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ధ్యాసగా, తెలంగాణ లక్ష్యంగా జీవించిన ప్రొఫెసర్ జయశంకర్ సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని డాక్టర్ మల్లేశ్వర్ కొనియాడారు. కొత్తపల్లి జయశంకర్ 1995 నుంచి సిద్ధాంతకర్తగా రాష్ట్రమంతా తిరిగి, తెలంగాణ రాష్ట్రం రాజకీయ ప్రక్రియ ద్వారానే సాధ్యమని ఉద్యమకారులను ఒప్పించడంలో విజయం సాధించారని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావం చూడకుండానే జూన్ 21, 2011న కన్నుమూసిన జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని తెలంగాణ జాతి ఎప్పటికీ మరువబోదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు బాబు యాదవ్, పాస్ నాయకులు పోశాల రాజకుమార్ గౌడ్, మోతే చిరంజీవి, ప్రనూప్పు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ ఉద్యమ పితామహుడు, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజకుమార్, మేకల సత్యపాల్, అంగన్‌వాడీ టీచర్లు భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, విద్యార్థులు, మరియు ఆయాలు పాల్గొన్నారు.

# అక్కంపేటలో జయశంకర్ కు ఘన నివాళి



**ఆత్మకూరు, వరంగల్ వాయిస్:** తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతిని ఆయన స్వగ్రామమైన ఆత్మకూరు మండలం అక్కంపేటలో శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ముద్దం కృష్ణ, మాజీ సర్పంచ్ విజయ అంశాల్ రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్దం కృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో జయశంకర్ స్వగ్రామాన్ని పట్టించుకోలేదని, జయశంకర్ సార్ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపు మల్లికార్జున్, ఎస్సీ సెల్ నాయకులు బిక్షపతి, ఓదెల రవీందర్, రేగుల రాజేష్, పెద్ద బోయిన రవి, వాసరి భద్రయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు శీలం నరేష్, మంద ప్రవీణ్, మస్కు మల్లయ్య, ఎరుకల చంద్రపాల్, రఘు, బొడ్డు శ్రీనివాస్, యాకుబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో 11 సంవత్సరాల క్రితం ఐక్యరాజ్యసమితి (UNO) అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించినప్పటి నుంచి, ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాము. ఈరోజు గిర్మాజీపేట మండలంలో, మండల అధ్యక్షులు సీతా నాగరాజు అధ్యక్షతన 28వ డివిజన్‌లోని సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగాశాలకు ముఖ్య అతిథిగా నెక్కొండకు చెందిన జిల్లా సీనియర్ నాయకులు అంబాల రాంగోపాల్ హాజరయ్యారు. యోగాను మన నిత్య జీవితంలో ఉదయం పూట భాగం చేసుకుని సాధన చేస్తే మానసిక, శారీరక రుగ్మతలు, ఒత్తిడి దూరమై, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీశ్ షా, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, కార్యక్రమం కో-కన్వీనర్ ముంద్రాతి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి రామిని సుమన్, మండల ఉపాధ్యక్షులు జెట్లింగ్ శివప్రసాద్, నేరెళ్ల లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేఘరాజ్ సుమన్ ఖత్రి, యోగా గురువు తిరుపతి, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని పలు రకాల యోగాసనాలు చేశారు.



# పెద్ద సారు డ్యూటీ ఒక్క గంటేనా?

◆ పనితీరుపై మండల ప్రజల ఆగ్రహం
◆ 'ప్రత్యేక' పాలనలో ప్రజల అవస్థలు
◆ పట్టించుకునే నాథుడే లేడా?



**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండల పంచాయతీ రాజ్ శాఖ అధికారి విధుల పట్ల మండల ప్రజలు ఆశ్చర్యం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు అధికారి పనితీరు సరిగా లేదని, కేవలం ఒక గంట మాత్రమే విధులు నిర్వర్తించి వెళ్లిపోతున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. తప్పనిసరిగా క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాల్సిన అధికారి కనీసం తన విధులు నిర్వర్తించకపోవడం, దీనిపై అడిగే నాథుడే లేకుండా పోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలు ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉండగా, మండల పంచాయతీ రాజ్ శాఖ అధికారి తీరు మరింత దారుణంగా ఉందని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఒకటి లేదా రెండు గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి నివేదికలు సమర్పించాల్సిన సదరు అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా, జిల్లా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. సదరు అధికారి తీరు, వ్యవహార సరళి దామెర మండల ప్రజల్లో, నాయకుల్లో చర్చనీయాంశంగా మారింది. ఉన్నతాధికారులు తక్షణమే సదరు అధికారిపై తగు చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

## జిలెటిన్ స్టిక్స్‌తో ట్రాక్టర్ పట్టివేత

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని కొంకపాక క్రాస్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన కంప్రెసర్‌తో కూడిన ట్రాక్టర్‌ను పోలీసులు తనిఖీ చేశారు. దర్యాప్తులో, డ్రైవర్ వద్ద రాళ్లను పగలగొట్టడానికి ఉపయోగించే అనుమతి లేని జెలటిన్ స్టిక్స్‌తో పాటు డిటోనేటర్లు ఉన్నట్లు తేలింది. పర్వతగిరి నివాసి అయిన 22 ఏళ్ల డ్రైవర్ వరికుప్పల పవన్ కళ్యాణ్ నుంచి పోలీసులు 39 డిటోనేటర్లు, 90 జెలటిన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. AP 20L 0689 నంబర్ గల ట్రాక్టర్‌ను కూడా సీజ్ చేసి, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని మైలారం, హుస్సేన్‌పల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మిస్తామని పేదలను మోసం చేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మళ్లీ పేదల కోసం ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద ఇసుక టోకెన్లు తీసుకుని వినియోగించుకోవాలని సూచించారు. విడతల వారీగా అర్హులందరికీ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు దీవించాలని ఆయన కోరారు. నాయకులు మసికే కుమార్, లడే రాజ్‌కుమార్, గుండేకారి రాజేందర్, రాజు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి

**తాటిపాముల వెంకట్రాములు డిమాండ్**



**వరంగల్ వాయిస్, వరంగల్:** కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో చేస్తున్న అమానుషమైన ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. "ఆపరేషన్ కగార్" పేరుతో వందలాది మంది మావోయిస్టు నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీలను అత్యంత దారుణంగా కాల్చి చంపడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావును, ఆ తర్వాత సుధాకర్, భాస్కర్‌లను, ఇటీవల అల్లూరి జిల్లా మారేడుపల్లి ప్రాంతంలో స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ తో పాటు మరో ఇద్దరిని పట్టుకొని కాల్చి చంపడం కిరాతకమని ఆయన ఖండించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ కగార్"ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వెంకట్రాములు ఈ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## వంగర పీవీ రంగారావు పాఠశాలలో యోగా డే వేడుకలు



**వరంగల్ వాయిస్, వంగర :** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, వంగర గ్రామంలోని పీవీ రంగారావు తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుల్తానా, వంగర సబ్ ఇన్‌స్పెక్టర్ దివ్య, పీఈటీ జి. కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా పాఠ్యపుస్తకాల విక్రయం

**మదర్ ల్యాండ్ పాఠశాల పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్**



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** అక్రమంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న మదర్ ల్యాండ్ పాఠశాల పర్మిషన్‌ను రద్దు చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బి విద్యార్థి సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. హకీమ్ నవీద్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అమ్మకూడదని ఎన్ని జీవోలు ఉన్నప్పటికీ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వాటిని తుంగలో తొక్కుతూ ఎంఆర్‌పీ రేట్ల కంటే అధిక ధరలకు అమ్ముతూ ప్రజలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తూ, వారితో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంటూ మద్దతు ఇస్తున్న వరంగల్ డీఈఓ జ్ఞానేశ్వర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మదర్ ల్యాండ్ పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నందున ఆ పాఠశాల పర్మిషన్ రద్దు చేసి, యాజమాన్యంపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నర్సంపేట ఎంఈఓ సారయ్య మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, టైలు, బెల్టులు విక్రయించడానికి బుక్ స్టాల్ ఏర్పాటు చేస్తే ఆ పాఠశాల పర్మిషన్‌ను తక్షణమే రద్దు చేస్తామని హెచ్చరించారు. మదర్ ల్యాండ్ హైస్కూల్‌లో పుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, ఏఐఎస్‌బి జిల్లా కన్వీనర్ ఎండీ రోహిత్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా నాయకులు పోలబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ కక్ష సాధింపు చర్య

**బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఏనుగుల రాకేష్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నందుకే ఈ అరెస్ట్ జరిగిందని ఆయన ఆరోపించారు. అర్ధరాత్రి హైదరాబాద్ విమానాశ్రయంలో అరెస్ట్ చేసి, ఉదయం 10 గంటలు కావస్తున్నా ఇంకా కోర్టులో హాజరుపరచలేదని రాకేష్ రెడ్డి తెలిపారు. ఒక ఎమ్మెల్యే అని కూడా చూడకుండా, కనీసం ములాఖాత్‌కు కూడా అవకాశం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హింసించాలని చూస్తుందని, ఇది ప్రజా పాలనలా కాకుండా పైశాచిక పాలనలా ఉందని ఆయన విమర్శించారు. అక్రమ మైనింగ్ చేస్తున్న దళారులను ప్రశ్నించి, ప్రజల కోసం నిలబడిన నాయకుడిపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై, నాయకులపై ఎన్ని నిర్బంధాలు పెట్టినా, అక్రమ కేసులు బనాయించినా న్యాయపరంగా ఎదుర్కొంటామన్నారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

● అదనపు కలెక్టర్ మహేందర్ జి



**వరంగల్ వాయిస్, ములుగు :** సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు అంకితభావంతో అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇతర రాష్ట్ర సరిహద్దు మార్గాల ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున, అధికారులు కటుదిటమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుంచి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, జిల్లాలో ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలను పక్కాగా గుర్తించాలని, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా పోలీస్, ఎక్సైజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వాడినట్లు దృష్టికి వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఈ. సూర్యనారాయణ (డీసీఈబీ), ములుగు జిల్లా విద్యాశాఖ కార్యాలయ కార్యదర్శి మోహన్, ములుగు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ రావు (జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి), ములుగు డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ దుర్గేశ్వర్, టీఎస్ఏఎన్‌బీ డీఎస్పీ కే. సైదులు (వరంగల్), ములుగు డిప్యూటీ సీటీఓ బి. దుగ్నేశ్వర్, ములుగు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సీహెచ్. రవీందర్ రెడ్డి, ములుగు ఇంటర్మీడియట్ విద్య విభాగం జూనియర్ అసిస్టెంట్ పి.సురేష్, ములుగు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నా బాడీ నా ఇష్టం



కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రెట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో  నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్ట్రబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.



# కుబేరా సినిమాపై శేఖర్ కమ్ముల స్పందన ఇలా

దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేరా' చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. నాగార్జున, జిమ్ సర్భ్ ప్రత్యేక పాత్రల్లో నటించారు. ఈ సినిమా చూసిన అభిమానులు చాలా రోజుల తర్వాత తెలుగులో ఒక మంచి సినిమా వచ్చింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ నేడు సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేసింది. మీట్‌లో నాగార్జునతో పాటు దర్శకుడు శేఖర్ కమ్ముల పాల్గొని కుబేరని హిట్ చేసినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈ సినిమా రన్‌టైం (181 నిమిషాలు) ఎక్కువగా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్న విషయం తెలిసిందే. సినిమా రన్‌టైం కాస్త తగ్గించి ఉంటే బాగుండేదని టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించారు శేఖర్ కమ్ముల. కుబేర రన్‌టైం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కథ అనుకున్నప్పటి నుంచి రియాలిటీకి దగ్గరగా తీయాలి అనుకున్నాం. అందుకే అల తెరకెక్కించాం. ఈ సినిమా రన్‌టైం విషయంలో కామెంట్స్ వినిపిస్తున్న మాటా నిజమే కానీ. ఎంతవరకు కత్తిరించాలో.. ఎంత చూపించాలి అనేది దర్శకుడికి అతడి టీమ్‌కి తెలియనిది కాదు. అందుకే సినిమాను కత్తిరించకుండా ఉంచాం. అప్పుడే సినిమాకి న్యాయం చేసినట్లు ఉంటుంది. ప్రేక్షకులకు సినిమా నచ్చితే రన్‌టైం గురించి ఆలోచించరంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు.

# వరుస సినిమాలతో బిజీ..

ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్కీన్ షేర్ చేసుకుంది.  ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెర కెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా  సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది.  2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది.  తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి.





# తనకు ఇష్టం లేని పెళ్లి చేశాం..

మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు  తన కూతురు నిహారిక పెళ్లి గురించి మాట్లాడుతూ ..' నిహారిక పెళ్లి విషయంలో మేము పొరపాటు చేసాం. మేము వారిని ప్రోపర్ గా జడ్జ్ చేయలేకపోయాము. వారికి సింక్ అవ్వలేదు. మ్యూచువల్ గా ఇద్దరు విడిపోయారు. ప్రస్తుతం తను ప్రొడక్షన్ హౌస్ స్థాపించి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. ఏదో ఒకరోజు తను వేరొక అబ్బాయిని కలుస్తుంది. పెళ్లి చేసుకుంటుంది. అంతే. ఈసారి మాత్రమే కాదు నేనెప్పుడూ కూడా పిల్లల విషయాల్లో ఇన్వాల్వ్ అవ్వాలనుకోలేదు. నిహారిక పెళ్లి.. అబ్బాయిని చూపించింది మేమే తప్ప.. ఆమె మద్దతుతో మేము చేయలేదు. మేము చెప్పాము.. ఓకే అన్నట్లు అంతే. ఇష్టంతోనే పెళ్లి చేసుకుంది కానీ, అది తన స్వంత ఇష్టం కాదు.  వాళ్లు వద్దనుకున్నారు.. విడిపోయారు. నేనెప్పుడూ వారి మధ్య సిమెంట్ వెయ్యడం  కానీ, నిప్పు అంటించడం కానీ చేయలేదు. చేయను కూడా. నిహారికకు అడిగాను. ఆమె విడిపోతాను అంది. ఓకే అని చెప్పాను. మర్యాదపూర్వకంగానే విడిపోయారు. ఇప్పుడు తను తన జీవితాన్ని సంతోషంగా గడుపుతుంది' అని చెప్పుకొచ్చాడు.

# ప్రభుత్వ పథకాలు పటిష్ఠంగా అమలు కావాలి

- నిబంధనకు పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి
- నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి
- గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి
- దిశ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. కడియం కావ్య అధ్యక్షతన శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన దిశ సమావేశంలో మండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కృషి సమ్మాన్ నిధి, కృషి సించయ్ యోజన పథకాలు రైతులకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రభుత్వ సబ్సిడీ ఎక్కువగా ఉన్న పామాయిల్ సాగుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాలో ఎక్కువ మంది రైతులు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెరిగే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. పీఎంఆర్ఎఫ్ ఎంతమంది తీసుకుంటున్నారనే వివరాలను, క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన వారి వివరాలను, వారికందిస్తున్న వైద్య సేవలు, కోలుకున్న వారి వివరాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అందజేయాలన్నారు. వచ్చే దిశ మీటింగ్ నాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలు, శాఖలకు సంబంధించిన అన్ని వివరాలు ఉండేలా అధికారులు చూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రసూతి సేవలను అందించాలన్నారు. పల్లె, బస్తీ దావఖానాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో మరిన్ని అదనపు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆరోగ్యం అంటే శారీరక, మానసిక పరిస్థితులు బాగుండే విధంగా అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేలా, ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్స్ ప్రారంభించినట్లయితే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Daksha
Child Development Centre
Integrated Autism Therapy Centre
H.No. 15-1, 422/A&B, SVP Road, Above TATA Motor Showroom
2nd Floor, Beside Industrial Estate Arche, Mulugu Road,
WARANGAL, Telangana - 506007

# మానసిక అనారోగ్యంతోనే సమస్యలు

- 23, 24, 25 తేదీల్లో ఉచిత కన్సల్టెన్సీ
- దక్ష చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వాహకురాలు పూర్ణిమ
- సద్వినియోగం చేసుకోవాలంటూ పిలుపు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వ్యక్తిగత ఎదుగుదలకు, అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు మానసిక ఆరోగ్యం ఎంతో దోహదం చేస్తుందని దక్ష చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వాహకురాలు, చైల్డ్ సైకలాజిస్ట్ బి.పూర్ణిమ అన్నారు. ఎవరైతే మానసికంగా ఆరోగ్యంగా ఉంటారో వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆమె వెల్లడించారు. ములుగు రోడ్డులోని టాటా మోటర్స్ షోరూమ్ పైన దక్ష చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఉచిత కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నట్లు పూర్ణిమ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. విద్యార్థి దశ నుంచే మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. మానసికంగా దృఢంగా ఉన్న వ్యక్తి జీవితంలో ఎలాంటి కష్టాలొచ్చినప్పటికీ వాటిని సులభంగా ఎదుర్కొంటాడని వివరించారు. ఆ ధైర్యం మానసిక ఆరోగ్యంతోనే సాధ్యమన్నారు. మనం శారీరక అనారోగ్యాన్ని అనుభవించినట్లే మానసిక అనారోగ్యం కూడా మనలను వేదిస్తుందన్నారు. మానసిక ఒత్తిడి ఫలితంగా గుండె తీవ్రంగా కొట్టుకోవడం, ఏకాగ్రత లేకపోవడం, తప్పులు చేయడం సర్వసాధారణంగా జరిగిపోతుంటాయని పూర్ణిమ తెలిపారు. అయితే మనం శారీరక ఆరోగ్యానికి ఇచ్చిన ప్రాధాన్యం మానసిక ఆరోగ్యానికి ఇవ్వడంలేదన్నారు. అందువల్లే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకోలేక పోతున్నామని వెల్లడించారు. శారీరక అనారోగ్యానికి చికిత్స చేసినట్లే మానసిక అనారోగ్యానికి కూడా చికిత్స చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ఫిజికల్ యాక్టివిటీ శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే కాకుండా మానసిన దృఢత్వానికి తోడ్పడుతుందని వివరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరినీ మానసిక ఆరోగ్యంగా ఉంచాలన్న లక్ష్యంతోనే దక్ష చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు ప్రముఖ చైల్డ్ సైకాలజిస్ట్ పూర్ణిమ తెలిపారు. 23,24,25 తేదీల్లో నిర్వహించనున్న ఉచిత కన్సల్టెన్సీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఘనంగా ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

- హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ప్రమాణస్వీకారం చేయించిన ఈఓ శేషు భారతి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థాన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం శనివారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా దేవాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ శేషుభారతి ధర్మకర్తల మండలిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ బి.శివసుబ్రహ్మణ్యం అధ్యక్షులుగా తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు ధర్మకర్తలుగా పార్నంది నర్సింహమూర్తి ఎక్స్ ఆఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ధర్మకర్తలందరినీ అభినందిస్తూ కండువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మకర్తలందరూ దేవస్థాన ఛైర్మన్ తో కలసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది సమన్వయంతో ఆలయ వ్యవహారాలు ధర్మబద్ధంగా నిర్వహించాలని, ఆలయంలోని ఆచార సంప్రదాయాలకు భంగం కలిగే విధంగా వ్యవహరించకూడదన్నారు. ఆలయ ప్రాంగణంలో, ఆలయ పరిపాలనా నిర్వహణలో రాజకీయాలకు తావియ్యకుండా ఆలయ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అట్లాగే ఉత్సవాల్లో ముందుండి భక్తులకు ఎలాంటి అసౌకర్యములు కలుగకుండా చూడాలన్నారు. అనంతరం కొత్తగా నియమితులైన ధర్మకర్తలను అభిమానులు పూలమాలలు, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధానార్చకులు భద్రకాళి శేషు, 11వ డివిజన్ కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మీ–సురేందర్, ఈవి శ్రీనివాస్, దేవాలయ అర్చకులు, సిబ్బంది, వందలాది మంది భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా కృషి చేసిన మట్టెవాడ ఇన్ స్పెక్టర్ గోపిని శాలువతో సత్కరించారు.




# ప్రభుత్వం ఫెయిల్ అయింది

- అక్రమంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్
- సుబేదారి పోలీస్ స్టేషన్ లో పరామర్శించిన ఎర్రబెల్లి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పాలనలో ఫెయిల్ అయిన రేవంత్ సర్కార్ బీఆర్ఎస్ నేతలపై అక్రమంగా కేసులు పెట్టి పాశవిక ఆనందం పొందుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. శనివారం సుబేదారి పోలీస్ స్టేషన్ లో కౌశిక్ రెడ్డిని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శంషాబాద్ విమానాశ్రయంలో హుజురాబాద్ పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. సీఎం రేవంత్ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## జయశంకర్ సార్ కు నివాళి..

స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా బతికిన మహనీయుడు, తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు, మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ (ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనంలోని) జయశంకర్ సార్ విగ్రహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com